
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక



ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 125 | శనివారం 29 ఆగస్టు 2026 | పేజీలు : 4 | వెల : 3/-


## ఏజెన్సీలో డ్రోన్లతో
# వైద్య సేవలు



- సీఎం చంద్రబాబు ప్రకటన
- ఏపీలోని ఏజెన్సీ ప్రాంతాల్లో డ్రోన్లతో వైద్య సేవలు
- మందులు, రక్త నమూనాల రవాణాకు డ్రోన్ల వినియోగం
- పీహెచ్‌సీలను జిల్లా ఆసుపత్రులతో అనుసంధానించేలా ప్రణాళిక
- టెక్నాలజీతో ప్రజల ప్రాణాలు కాపాడటమే లక్ష్యమన్న సీఎం చంద్రబాబు

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాలకు వైద్య సేవలను వేగంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సాంకేతికతను వినియోగించుకోనుంది. డ్రోన్ల ద్వారా మందులు, వైద్య పరికరాలను సరఫరా చేసే బృహత్తర ప్రాజెక్టును త్వరలో విస్తృతం చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. సాంకేతికత ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తెచ్చినప్పుడే దానికి నిజమైన సార్ధకత లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో తలపెట్టిన డ్రోన్ ప్రాజెక్టును సమీక్షించినట్లు చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా స్పందిస్తూ, రహదారి సౌకర్యాలు పరిమితంగా ఉండే గిరిజన ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలు అందించడంలో డ్రోన్లు విప్లవాత్మక మార్పులు తీసుకువస్తాయని అన్నారు. డ్రోన్ల ద్వారా రక్త నమూనాలను సేకరించడం, అత్యవసర ఔషధాలను వేగంగా చేరవేయడం వంటివి ఈ ప్రాజెక్టులో కీలకమని వివరించారు. ఈ వ్యవస్థ ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను (పీహెచ్‌సీ) జిల్లా ఆసుపత్రులతో, ఇతర వైద్య - మిగతా3లో

## గడువు 4 వారాలు
# పొడిగించాలి



- ఓటర్ల తొలగింపుపై సీఈసీకి సీఎం రేవంత్ రెడ్డి లేఖ
- తెలంగాణలో 92.86 లక్షల ఓట్లు పోయాయన్న రేవంత్ రెడ్డి
- అర్హులైన వారు ఓటు కోల్పోకుండా సమగ్ర పరిశీలన జరపాలని విన్నపం
- ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు భద్రతను కల్పించాలన్న సీఎం

**హైదారాబాద్**

తెలంగాణలో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై కేంద్ర ఎన్నికల కమిషనర్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. ఈ సవరణ ప్రక్రియలో భాగంగా ఏకంగా 92.86 లక్షల ఓట్ల తొలగింపుకు సంబంధించిన నోటీసులు, పరిశీలనలు వెలువడటంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన పౌరులెవరూ ఓటు హక్కు కోల్పోకుండా చూసేందుకు సమగ్ర పరిశీలన అత్యవసరమని కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం నిర్ణయించిన గడువులోగా నోటీసులకు స్పందించడం, అభ్యంతరాలు నమోదు చేయడం, అవసరమైన ఆధార పత్రాలను సమర్పించడం సాధారణ పౌరులకు సవాలుగా మారిందని సీఎం పేర్కొన్నారు. ముఖ్యంగా ఉపాధి కోసం తాత్కాలికంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వలస కూలీలు, రోజువారీ కూలీలు తమ ఓటు హక్కును నిరూపించుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో ఓటర్ల నుంచి క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరించే సమయాన్ని మరో నాలుగు - మిగతా3లో

## దేశవ్యాప్తంగా
# రేపు నీట్ పీజీ-2026 పరీక్ష

**హైదారాబాద్**

దేశవ్యాప్తంగా వైద్య విద్యలో పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) సీట్ల భర్తీకి నిర్వహించే జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్–పీజీ 2026)కు సర్వం సిద్ధమైంది. ఆదివారం (ఆగస్టు 30) దేశంలోని 340 నగరాల్లో 1,300 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్షను నిర్వహించనున్నారు. ఈ ఏడాది రికార్డు స్థాయిలో 2.73 లక్షల మందికి పైగా వైద్య గ్రాడ్యుయేట్లు ఈ పరీక్షకు హాజరుకానున్నారు. పరీక్ష నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ పరీక్ష ద్వారానే దేశంలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో ఎండీ (డాక్టర్ ఆఫ్ మెడిసిన్), ఎంఎస్ (మాస్టర్ ఆఫ్ సర్జరీ) వంటి ఉన్నత వైద్య కోర్సులలో ప్రవేశాలు కల్పిస్తారు. గతేడాదితో పోలిస్తే ఈసారి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సంఖ్య 12.5 శాతం పెరిగినట్లు అధికారులు తెలిపారు. - మిగతా3లో





## రేవంత్ రెడ్డి భాషపై
# ఎథిక్స్ కమిటీలో చర్చించాలి

- వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్
- అసెంబ్లీలో రేవంత్ వాడుతున్న భాషపై ఎథిక్స్ కమిటీలో విచారణ జరపాలన్న వేముల
- అసెంబ్లీలో అనుచితంగా ప్రవర్తించిన వారిపై చైర్మన్ కు ఫిర్యాదు చేశామని వెల్లడి
- కౌశిక్ రెడ్డికి వివరణ ఇచ్చుకునే అవకాశం

**హైదారాబాద్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వాడుతున్న పదజాలం, అనుచిత వ్యాఖ్యలపై ఎథిక్స్ కమిటీలో విచారణ జరపాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎథిక్స్ కమిటీ సమావేశంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ తరఫున తమ వాదనను ఎంతో బలంగా - మిగతా3లో

## చంద్రబాబు సీఎం పర్యటనలో
# పటిష్ట బందోబస్తు చేపట్టండి

**జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**బందోబస్తు వెళ్లే పోలీసు అధికారులు, సిబ్బందితో ఎస్పీ జగదీష్ సమావేశం**



**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం ఆగస్టు 29**

అనంతపురం నగరంలో తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు పార్టీ అధ్యక్షులు వివాహం మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హాజరుకానున్నారురాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు  ఈనెల 30వ తేదీన అనంతపురం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో పటిష్ట భద్రతా చర్యలు చేపడుతున్నట్లు లిజిల్లా ఎస్పీ పి.జగదీష్  తెలిపారు. పర్యటన బందోబస్తుకు సంబంధించి శనివారం జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో బందోబస్తుకు వెళ్లే అధికారులు, సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ.. నగరంలోని శిల్పారామం హెలిప్యాడ్ నుంచి బళ్లారి రోడ్డులోని ఎంవైఆర్ కళ్యాణ మండపం వరకు, తిరిగి హెలిప్యాడ్ వరకు సీఎం ప్రయాణించే మార్గాల్లో ఎలాంటి భద్రతా లోపాలు తలెత్తకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వీఐపీ భద్రత దృష్ట్యా ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది తమకు కేటాయించిన విధులను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని - మిగతా2లో



# ప్రకృతి నియమాలకు అనుగుణమైన జీవనశైలితోనే సంపూర్ణ ఆరోగ్యం

## -- ప్రముఖ ప్రకృతి వైద్య నిపుణులు డా. మంతెన సత్యనారాయణ రాజు






**అంకుశం న్యూస్ తిరుపతి ఆగస్టు 29** ఆధునిక జీవనశైలిలో మారుతున్న ఆహారపు అలవాట్లు, సమయపాలన లోపం కారణంగా అనేక అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని ప్రముఖ ప్రకృతి వైద్య నిపుణులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు డా. మంతెన సత్యనారాయణ రాజు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆయుష్ శాఖ, టీటీడీ సంయుక్త ఆధ్వర్యంలో "యోగ, ప్రకృతి వైద్యంతో ఆరోగ్య పరిరక్షణ" అంశంపై రెండు రోజుల అవగాహన కార్యక్రమం శనివారం తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో తొలి రోజు టీటీడీ విద్యాసంస్థల విద్యార్థులకు, రెండో రోజు టీటీడీ ఉద్యోగులు, పురప్రజలకు ముందస్తు ఆరోగ్య సంరక్షణ, డిజిటల్ సమతుల్యత, ఆహారమే ఔషధం, డిజిటల్ డిటాక్స్ తదితర అంశాలపై డా. మంతెన సత్యనారాయణ రాజు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. సాయంత్రం ఆరు గంటలలోపే రాత్రి భోజనం "ఆరోగ్య సంజీవిని" అంశంపై డా. మంతెన సత్యనారాయణ రాజు మాట్లాడుతూ, జీవన విధానం ప్రకృతి నియమాలకు అనుగుణంగా ఉండాలని సూచించారు. సూర్యోదయం, సూర్యాస్తమయాలను అనుసరించి దైనందిన కార్యక్రమాలను క్రమబద్ధీకరించుకోవాలని తెలిపారు. ముఖ్యంగా రాత్రి భోజనాన్ని సాయంత్రం ఆరు గంటలలోపే పూర్తి చేసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని చెప్పారు. రాత్రి ఆలస్యంగా భోజనం చేసి వెంటనే నిద్రించడం వల్ల జీర్ణవ్యవస్థపై అదనపు భారం పడుతుందని తెలిపారు. సాయంత్రం వేళ అవసరాన్ని బట్టి డ్రైఫ్రూట్స్, విత్తనాలు, పండ్లు వంటి సహజ ఆహారాన్ని తీసుకోవచ్చని సూచించారు. ఆహారంలో చిరుధాన్యాలకు ప్రాధాన్యం
ప్రపంచంలోని అనేక దేశాల్లో ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్ విధానాన్ని పాటిస్తున్నారని తెలిపారు. ఆహారం తీసుకునే సమయం, పరిమాణంపై నియంత్రణ ఉండాలని సూచించారు. రోజువారీ ఆహారంలో చిరుధాన్యాలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలు లభించి ఆరోగ్యానికి మేలు జరుగుతుందని వివరించారు.

"ఏకభుక్తం, లంఖణం -- పరమౌషధం"

దాదాపు రెండు వేల సంవత్సరాల క్రితమే మన ఋషులు ఇంద్రియ నిగ్రహం, యోగం, ధ్యానం, నియమబద్ధమైన జీవన విధానం ద్వారా ఆరోగ్య సూత్రాలను ఆచరించారని డా. మంతెన సత్యనారాయణ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, తిరుపతి మున్సిపల్ కమిషనర్ జయకృష్ణ, ఆయుష్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డా. నాగముని నాయక్, టీటీడీ డిప్యూటీ ఈవో గోవిందరాజన్, విద్యాసంస్థల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పరిపాలన కాదు.. సజ్జల ముఠా పరిపాలించారు

**హైదరాబాద్ :** వైసీపీ తనపై నమ్మద్రోహి అని తప్పుడు ప్రచారం చేస్తుందని అందుకే కొన్ని విషయాలపై క్లారిటీ ఇస్తున్నానంటూ ఆ పార్టీ మాజీ నేత విజయసాయిరెడ్డి బహిరంగ లేఖ రాశారు. ఇందులో ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. 2019 వరకు పార్టీలో జగన్‌దే నెంబర్ వన్ పొజిషన్‌గా ఉండేదని, కానీ సజ్జల వచ్చాక పరిస్థితులు మారిపోయాయని అన్నారు. ఇప్పుడు జగన్ రెండో స్థానంలో ఉన్నారని, పార్టీని సజ్జల లీడ్ చేస్తున్నారని ఆరోపించారు. అక్కడ ఎవరికి ఇష్టం ఉన్నా లేకపోయినా సజ్జల మాట చెల్లుబాటు అవుతుందని, జగన్‌ది ప్రేక్షక పాత్రేనని విమర్శించారు. విజయసాయి రెడ్డి రాసి పూర్తి లేఖ యథావిధిగా ఇక్కడ చదువుకోవచ్చు. "వైయస్సార్సీపీ "కోటరీ" నా మీద "నమ్మక ద్రోహి" అంటూ సోషల్ మీడియాలో దుష్ప్రచార పోస్టులు పెట్టిస్తున్నందున ఈ బహిరంగ లేఖ రాస్తున్నాను. నమ్మకద్రోహినే అయితే ఆనాడే సజ్జల మాదిరిగా కాంగ్రెస్తో సంధి చేసుకుని, సీబీఐ, ఈడీ చార్జిషీట్‌లో నా పేరు లేకుండా చేసుకునేవాడిని. జగన్‌కి నమ్మకస్తుడిని అనే ఒకే ఒక్క కారణంగా జగన్‌తో పాటు ప్రతి చార్జిషీట్లోనూ నన్ను ఎ-2గా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చేర్చింది. జగన్‌ను 16 నెలలు జైల్లో ఉంటే నన్ను 15 నెలలు జైల్లో పెట్టారు. నమ్మక ద్రోహం నా రక్తంలో ఉంటే, అప్పుడే అప్రూవర్గా మారేవాడిని. 2024 ఎన్నికల తర్వాత కూడా నాకు సంబంధం లేని లిక్కర్ స్కామ్‌లో నన్ను ఎ-5గా చేర్చారు. కాకినాడ సీపోర్టు కేసులో ఏ-2 గా చేర్చారు. ఈ రెండున్నర ఏళ్ల టీడీపీ పాలనలో "సకల శాఖల మంత్రి" పేరు మాత్రం ఇంతవరకు ఏ చార్జిషీట్లోనూ లేదు. జగన్‌కి వెన్నుపోటు పొడుస్తూ, ఆయనకు తెలవకుండా టీడీపీతో కలిసి ఎలా పని చేయాలో, ఏ కేసులూ లేకుండా ఎలా చేసుకోవాలో అక్కడ ఉన్న "కోటరీ నాయకుడు"కి తెలిసినంత నాకు తెలవదు. నేను ఏనాడూ అలాంటి నమ్మక ద్రోహం పనులు చేయలేదు. ఇప్పుడు పార్టీ మారటానికి రెడీగా ఉన్న "ఉత్తరాంధ్ర నాయకుడు"తో కలిసి ఈ కోటరీ నాయకుడే 2020నుంచి జగన్ ముఖ్యమంత్రిగా ఉండగా, నా మీద విపరీతంగా చాడీలు చెప్పించి నన్ను ఉత్తరాంధ్ర బాధ్యతలనుంచి తప్పించటానికి కారణం అయ్యాడు. జగన్ మెప్పు పొందడానికి నాస్తికుడుగా, కమ్యూనిస్ట్ గా చెప్పుకునే ఇతను వైఎస్సీపీకే కాదు, రాష్ట్రానికే నమ్మకద్రోహి. కుటుంబం కోసం 40ఏళ్ళు అత్యంత నమ్మకస్తుడిగా పని చేసిన నేను, నా ఆత్మగౌరవానికి 2020 నుంచి భంగం కలిగించింది ఎవరు? నన్ను పీఎంవోలో కాని, ఢిల్లీలో కాని, పార్టీలో కాని, అవమానకరంగా అంచలంచెలుగా తగ్గించింది ఎవరు ? పొమ్మనలేక పొగ పెట్టింది ఎవరు? అతిపెద్ద 2019 ఎన్నికల విజయం తర్వాత సజ్జల ప్రమేయం ఎలా శృతి



మించింది. పార్టీకి నా సేవలు ఏంటి, సజ్జల ద్రోహం ఏంటి? పరిపాలన జగన్ చేశారా?, "సజ్జల" సకల శాఖ మంత్రిగా, ఒక రాజ్యాంగేతర శక్తిగా తన ముఠాతో చేసిన పాలనలో, జగన్‌ని, ఎలా ఎవ్వరిని కలవకుండా, మంత్రులకు సహితం అపాయింట్మెంట్‌లు లేకుండా గోడ కట్టింది ఈ సజ్జల కాదా? కార్యకర్తలు, నాయకులు, పార్టీ కోసం పనిచేసేవారు, ఈ సజ్జల కింద పని చేయల్నా? ఇది జగన్ ని నమ్మి పని చేద్దామని ఉన్న వారికి పట్టిన ఖర్మ కాదా ? జగన్ని నమ్మి పని చేసే సీనియర్లు, నాయకులు, కార్యకర్తలు 2029లో మరోసారి పార్టీ ఓడిపోతే సజ్జలని తిట్టుకుంటూ రాజకీయాల నుంచి రిటైర్ అయిపోవాల్సిందేనా? నా సంగతి తర్వాత... కుటుంబ సభ్యులు సైతం దూరం అయింది. ఈ ప్రబుద్ధుడు సజ్జల వలన కాదా ?ఒక పెద్దిరెడ్డి, ఒక బొత్స, ఒక వైవీ సుబ్బారెడ్డి, ఒక మిథున్ రెడ్డి, ఒక సాయిరెడ్డి అందరూ రీజినల్ కోఆర్డినేటర్స్ గా, సజ్జలని రాష్ట్ర పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ గా మమ్మల్ని మానిటర్ చెయ్యాలని, మేమంతా ఆయనకు రిపోర్ట్ చెయ్యాలన్న ఆదేశాలు మిగతా నాయకులకు ఆమోదయోగ్యమో నాకు తెలియదు కానీ, నాకు మాత్రం కాదు. అందుకే నా ఆత్మగౌరవాన్ని చంపుకుని పని చేయలేక ... 4సంవత్సరాల రాజ్యసభ పదవీ కాలాన్ని వదులుకొని , వైసీపీ గుర్తుపై ఎన్నికైనందుకు నైతికసూత్రాన్ని పాటిస్తూ రాజీనామా చేయడం జరిగింది. జగన్ ని నేను రెండు సంవత్సరాలు నోరు తెరచి ఒక్క మాట మాట్లాడలేదు. కోటరీ కారణంగా నాకు జరిగిన అవమానాల కారణంగా బయటకు వచ్చా అని పదేపదే చెప్పాను. అయినా, అదే కోటరీ వారంతా, ఈ రోజు నేను పార్టీ పెడతానంటే నన్ను విమర్శిస్తున్నారు. నేను నేరుగా గెలిచేందుకే ప్రజాస్వామ్యబద్దంగా యుద్ధం చేస్తా... అంతే గాని, అప్పట్లో ప్రభుత్వాన్ని, ఇప్పుడు పార్టీని కబ్జా చేసి, జగన్ ని రోజు మోసం చేస్తూ కోవర్ట్ రాజకీయం చేయడం నాకు చేత కాదు. ఇది విజయసాయి రెడ్డిగా నా మాటజగన్ పెట్టుకున్న రెండు అంచల వ్యవస్థలో అనేక విషయాల్లో నా ఆత్మాభిమానం మీద కొడుతుంటే తట్టుకోలేకపోయాను. అంతకు ముందు, మంగళగిరిలో 2022లో జరిగిన పార్టీ ప్లీనరీలో నేరుగా ఈ సకల శాఖ మంత్రి నా మీద డైరెక్టుగా, భౌతికంగా దాడి చేస్తే జగన్ కి తెలిసి ప్రేక్షకపాత్ర వహించారు. ఈ విషయం పార్టీలో అక్కడున్న నాయకులు కూడా చూశారు. ఇవన్నీ తెలిసి కూడా అప్పటికే అతడి చేతిలో బందీ అయిపోయిన జగన్, నన్ను పూర్తిగా పక్కన పెట్టేందుకు, 2022లో ఎమ్మెల్యేలు, ఎంపీలు, సమన్వయకర్తల మీటింగ్‌లలో "సాయన్న వయసు అయిపోయింది - ముసలోడు అయిపోయాడు" అంటూ అనుబంధ సంఘాల ఇంచార్జ్ బాధ్యతలు తప్పిస్తూ మాట్లాడారు. ఆ తర్వాత గుంటూరు జిల్లా నుంచి తిరుపతి జిల్లా వరకు ఉన్న ఇంచార్జ్ భాద్యతలను తప్పించారు. కోర్ కమిటీలో నుంచి తొలగించారు. నేను నమ్మకస్తుడినే అయినా నా మీద ఇలా టార్గెట్ చేయించటంలో కోటరీ సక్సెస్ అయ్యింది. ఇలాంటి అవమానాలు మొత్తం 74 ఉన్నాయి. అవమానాలకు గురైనా, కడుపులోనే దాచుకున్న విషయాలు అనేకం ఉన్నాయి. 2020 వరకు జగన్ దృష్టిలో నా మాటకు ఎంతో విలువ ఉండేది. అదే కోటరీ కడుపు మంటకు కారణం అయింది. నేను ఎప్పుడూ కోటరీలో లేను. నేను ఢిల్లీలో జగన్ ఆదేశాల మేరకు పని చేయటంలో బిజీగా ఉంటే, సకల శాఖల మంత్రి జగన్ తోటే ఉండి నన్ను పడగొట్టే కార్యక్రమంలో బిజీగా ఉండేవాడు. ఇప్పుడు ఆ వైసీపీ పార్టీలో నంబర్ 2 ఎవరంటే జగన్. ఇప్పుడు నంబర్ వన్ ఎవరంటే "సకల శాఖల మంత్రి సజ్జల". ఆ పార్టీ గెలుస్తుందా... ఓడుతుందా ప్రజలు నిర్ణయిస్తారు. కానీ, నిరంతరం ఆ కొత్త నంబర్ వన్ ఆదేశాలకు తలవంచి ఇప్పుడున్న సీనియర్ల మాదిరిగా నేను సర్దుకుపోలేను. అతనికి నమస్కారాలు/సాష్టాంగాలు/దండాలు పెట్టలేను. ఇక అక్కడ ఉండలేని పరిస్థితి వచ్చింది. 2024 ఎన్నికల తర్వాత, ఈ పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. అందువల్లే పార్టీకి, నా రాజ్యసభ పదవికి కూడా రాజీనామా చేశాను. ఇప్పుడు వేరే పార్టీ పెడుతున్నాను. నేను జగన్‌కు నమ్మక ద్రోహం చేయలేదు. చేయను. పార్టీలో ఉండి, ఎవరు కోవర్టుగా పని చేస్తున్నారో, ఎవరు నమ్మక ద్రోహం చేస్తున్నారో వైయస్సార్ కాంగ్రెస్ కార్యకర్తలు, జగన్ అభిమానులు ఆలోచన చేసుకోవాలి. ఈ నిజాలు చెప్పకపోతే, విమర్శలు మాత్రమే ప్రచారంలోకి వస్తున్నాయి. మరో సందర్భంలో మీడియా ద్వారా మరిన్ని నిజాలు తెలియజేస్తా." అని ముగించారు.

## ఆదిలాబాద్ కాంగ్రెస్‌లో భగ్గుమన్న విభేదాలు

### డీసీసీ అధ్యక్షుడిపై బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆడే గజేందర్ తిరుగుబాటు!

**అదిలాబాద్ :** ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి రచ్చకెక్కాయి. జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు నరేష్ జాదవ్ తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆడే గజేందర్ తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. పార్టీలో తనకు తగిన గుర్తింపు, విలువ ఇవ్వడం లేదని, నరేష్ జాదవ్ ప్రతి విషయంలోనూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ పార్టీ నేతలను విస్మరిస్తున్నారని ఆరోపిస్తూ ఆయన అధిష్ఠానం వద్ద తేల్చుకునేందుకు సిద్ధమయ్యారు.?శనివారం ఉదయం ఆడే గజేందర్ తన అనుచరులు, పార్టీ ముఖ్య కార్యకర్తలతో కలిసి భారీ కాన్వాయ్‌తో హైదరాబాద్‌కు తరలివెళ్లారు. అక్కడ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను నేరుగా కలిసి జిల్లాలో జరుగుతున్న పరిణామాలపై ఫిర్యాదు చేయనున్నారు. ముఖ్యంగా ఇటీవల ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ పీఏసీ కమిటీలో తనకు ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వకపోవడంపై గజేందర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. దీనికితోడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్ల ఎంపిక ప్రక్రియలో బోథ్ నియోజకవర్గానికి చెందిన ఆశావహుల పేర్లను పక్కనబెట్టి, డీసీసీ అధ్యక్షుడు తన ఇష్టానుసారంగా వ్యవహరించారని ఆయన వర్గం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.

## 22ఏ కోసం పోరుబాట

**హైదరాబాద్ :** తెలంగాణలో ప్రజా సమస్యలపై నిరంతరం గళమెత్తుతూ పార్టీని బలోపేతం చేసుకునే దిశగా బీజేపీ ముందుకు సాగుతోంది. ఇటీవల విద్యార్థుల ఫీజు బకాయిల చెల్లింపును డిమాండ్ చేస్తూ విజయవంతంగా దీక్ష నిర్వహించిన బీజేపీ నాయకత్వం... తాజాగా రాష్ట్ర ప్రభుత్వ విధివిధానాలకు వ్యతిరేకంగా మరో రెండు ప్రధాన పోరాటాలకు సన్నద్ధమవుతోంఈ క్రమంలో నిషేధిత 22ఏ జాబితాలో చేర్చిన భూముల వ్యవహారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి బాధితులకు అండగా నిలిచేందుకు వచ్చే నెల (సెప్టెంబర్) 5, 6 తేదీల్లో బీజేపీ నేతలు భారీ దీక్ష చేపడుతున్నారు. ఈ దీక్షా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంపై చర్చించేందుకు ఈరోజు నిర్వహించిన సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు నేతృత్వంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొని భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. మరోవైపు, ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ లోని అసెంబ్లీ వరకు పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ 'రైతు యాత్ర' చేపడుతున్నారు. తెలంగాణలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత తీవ్రతరం చేయనున్నట్లు బీజేపీ ప్రకటించింది.

## వైసిపి మహిళా నేతలు ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేసత్తి

### మాజీ ఎమ్మెల్యేకి రాఖీ కట్టిన ఓం శాంతి బ్రహ్మకుమారీస్ సోదరిమణులు, వైసిపి మహిళా నేతలు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు:** రాఖీ పండుగ తో సందడి గా మారిన అనపర్తి వైఎస్సార్ కార్యాలయం. రాఖీ పౌర్ణమి సందర్భంగా అనపర్తి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి మహిళా విభాగం అధ్యక్షురాలు ఇమ్మంది విజయకుమారి ఆధ్వర్యంలో మహిళా విభాగం నాయకులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం అనపర్తి వైఎస్ఆర్సిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి కి మహిళా నేతలు రాఖీ కట్టారు ఈ సందర్భంగా మహిళా నేతలు మాట్లాడుతూ.. మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మహిళా సమస్యలపై స్పందిస్తూ అండగా ఉంటున్నారని తెలిపారు. డాక్టర్ సూర్యనారాయణ రెడ్డికి రాఖీ కట్టడం తమకు ఎంతో ఆనందంగా ఉందని మహిళా నేతలు పేర్కొన్నారు. మహిళల ఆత్మగౌరవం, భద్రత, సంక్షేమం కోసం తన వంతు బాధ్యతగా ఎల్లప్పుడూ అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే అన్నారు. రాఖీ కట్టిన సోదరీమణులందరికీ మాజీ ఎమ్మెల్యే సత్తి కృతజ్ఞతలు తెలిపారు. కాగా అనపర్తి ఓం శాంతి బ్రహ్మకుమారీస్ సోదరిమణి సుశీల, కుతుకులూరుకు చెందిన తేతల వెంకటలక్ష్మి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డికి రాఖీకట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా మహిళా విభాగం కార్యదర్శి కడియాల భూలక్ష్మి, అనపర్తి మండల మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి తేతలి రుక్మిణి, మండల ఎస్సీ సెల్ సెక్రెటరీ కొత్తపల్లి సత్యవతి, అనపర్తి గ్రామ మహిళా విభాగం అధ్యక్షురాలు జామిశెట్టి గంగాభవాని, గ్రామ మహిళా విభాగం కార్యదర్శి వేమగిరి సత్యవతి, గ్రామ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి వేదాల శ్రావణి, కర్రి శాంతి రెడ్డి తదితరులు ఉన్నారు.

## అమిదలగొందిలో ఘోర రోడ్డు ప్రమాదం

### విద్యార్థుల బస్సు--కేఎస్ఆర్టీసీ బస్సు ఢీ



**మడకశిర, ఆగస్టు 29:** మడకశిర మండలం అమిదలగొంది గ్రామ సమీపంలో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సూర్య విద్యానికేతన్‌కు చెందిన విద్యార్థుల బస్సు, కర్ణాటక వైపు నుంచి వస్తున్న కేఎస్ఆర్టీసీ బస్సు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో రెండు బస్సుల ముందు భాగాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ప్రమాద సమయంలో భారీ శబ్దం రావడంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న స్థానికులు బస్సుల్లో ఉన్న విద్యార్థులు, ప్రయాణికులను బయటకు తీసేందుకు సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదంలో గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. విద్యార్థుల బస్సు ప్రమాదానికి గురికావడంతో తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. తమ పిల్లల పరిస్థితి తెలుసుకునేందుకు పలువురు ఆసుపత్రులకు చేరుకున్నారు. ప్రమాదానికి అతివేగమా, డ్రైవర్ల నిర్లక్ష్యమా, రహదారి పరిస్థితులా అనే కోణాల్లో అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు, గాయపడిన వారి సంఖ్యపై అధికారిక సమాచారం వెలువడాల్సి ఉంది. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## రాప్తాడు పి.హెచ్. సి.కి సవీరా విద్యార్థినులు ఫ్యాన్లు వితరణ



**రాప్తాడు, అంకుశం న్యూస్ ఆగస్టు 29** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్యాధికారి డాక్టర్ శివకృష్ణ ఆధ్వర్యంలో సవీరా కాలేజ్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు నెల రోజులపాటు క్షేత్రస్థాయిలో గ్రామాలను సందర్శించారు. ఇందులో భాగంగా విద్యార్థినులు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి, ప్రజల ఆరోగ్య వివరాలు, వివిధ వ్యాధుల సమాచారాన్ని సేకరించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం, రికార్డులు, ఆసుపత్రిలో రికార్డుల నిర్వహణ, ల్యాబ్‌లో రక్తం, ఇతర ఆరోగ్య పరీక్షలు నిర్వహించే విధానంపై ల్యాబ్ టెక్నీషియన్ శ్రీధర్, అలాగే వివిధ వ్యాధులకు ఇచ్చే మందులు మరియు మాత్రల పంపిణీపై ఫార్మాసిస్ట్ మూర్తి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. నెల రోజుల శిక్షణ పూర్తయిన సందర్భంగా, దాని గుర్తుగా సవీరా నర్సింగ్ విద్యార్థినులు రాప్తాడు పి. హెచ్.సికి శనివారం రెండు స్టాండింగ్ ఫ్యాన్లను వితరణగా అందజేశారు. విద్యార్థుల ఉదారతను వైద్యాధికారి, సిబ్బంది అభినందించారు.

?ఈ కార్యక్రమంలో సవీరా కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ ఝాన్సీరాణి, రమ్య, ఆస్పత్రి సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సీఎం పర్యటనలో పటిష్ట బందోబస్తు చేపట్టండి

-మొదటిపేజీ తరువాయి

స్పష్టం చేశారు. ట్రాఫిక్ మళ్లింపులు, రూట్ బందోబస్తు, హెలిప్యాడ్ భద్రతపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పలువురు డీఎస్పీలు, సి.ఐ లు, ఎస్సైలు, తదితర పోలీసు అధికారులు, బందోబస్తు సిబ్బంది పాల్గొన్నారు.

## గెలుపోటముల కంటే భాగస్వామ్యం, క్రీడాస్ఫూర్తి ముఖ్యం

**జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**క్రీడల్లో రాణించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్, బహుమతులు అందజేసిన జిల్లా ఎస్పీ జగదీష్**





**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం ఆగస్టు 29** విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, సమయపాలన మరియు నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు చదువుతో పాటు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని జిల్లా ఎస్పీ పి.జగదీష్ లి తెలిపారు. ' లినేషనల్ స్పోర్ట్స్ డే' ను పురస్కరించుకుని ఆయన మార్గదర్శకత్వంలో ఆగస్టు 28, 29 తేదీలలో రక్షక్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు నిర్వహించిన వివిధ క్రీడా పోటీల ముగింపు వేడుకలు శనివారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ?చిన్నారులు వివిధ ఆటల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. పోటీల్లో గెలుపోటముల కంటే భాగస్వామ్యం, క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగడమే ముఖ్యమని ఎస్పీ పేర్కొన్నారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎస్పీ పి.జగదీష్ స్వయంగా సర్టిఫికెట్లు, మెడల్స్, బహుమతులు అందజేసి అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో అన్ని రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు క్రీడలు, ఆరోగ్యం, మానసిక వికాసానికి రక్షక్ ప్రైమరీ స్కూల్ ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని పాఠశాల నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధికి నూతన పరిశ్రమలు స్థాపించాలి

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



**అంకుశం న్యూస్అనంతపురం, ఆగస్టు 29:-** జిల్లాలో నూతన పరిశ్రమలు స్థాపించి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు 71,వ జిల్లా పరిశ్రమల ఎక్స్ పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ...పరిశ్రమల స్థాపనతోనే జిల్లా అభివృద్ధి చెందుతుందని జిల్లాలో నూతన పరిశ్రమలు స్థాపించేందుకు అధికారులు పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నూతన పరిశ్రమలు స్థాపించేందుకు అనుమతులకు సంబంధించి గత సమావేశం నుంచి ఇప్పటి వరకు29 దరఖాస్తులు వచ్చాయని.... ఇందులో 18 ఆమోదించడం జరిగింది. వివిధ కారణాల వల్ల ఒక దరఖాస్తు రిజెక్ట్ చేయడం జరిగింది. గడువులోపల పరిష్కరించాల్సిన 10 అర్జీలు వెంటనే క్లియర్ చేయాలన్నారు. జిల్లాలోని తిమ్మసముద్రం కళ్యాణదుర్గం తాడిపత్రి బుగ్గ నందు నిర్మాణ దశలో ఉన్న భారీ మరియు అతి భారీ పరిశ్రమలను త్వరితగతిన పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఉద్యానవన శాఖకు సంబంధించి స్నేహ ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్ట్ కు అనుమతులు మంజూరు చేయడం జరిగిందని త్వరలో పనులు ప్రారంభించాలన్నారు. నెడ్ క్యాప్ కు సంబంధించి నిర్మాణ దశలో ఉన్న 29 ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ యాదవ్, ఎల్ డి ఎం మారుతి శ్రీనివాసులు, వ్యవసాయ శాఖ జెడి, ఉద్యానవన శాఖ ఏడి ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ స్పోర్ట్స్ డే సెలబ్రేషన్ ఘనంగా జరుపుకున్న బాలికోన్నత పాఠశాల



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 29** జీవి ఈ జెడ్పిజిహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ లో శనివారం ఘనంగా జాతీయ దినోత్సవం క్రీడా సందర్భంగా ఈరోజు జాతీయస్థాయిలో మరియు రాష్ట్రస్థాయిలో జూడో కరాటే ఖురాష్ ఈ మూడు క్రీడారంగంలో ఆ పథకాలు సాధించినటువంటి విద్యార్థిని విద్యార్థులకు ప్రశంశ పత్రాలు అందజేస్తున్నటువంటి ప్రధానఉపాధ్యాయులు అయినటువంటి హెచ్ఎంగ్.సుమనా మేడం గారు క్రీడల్లో కూడా మరింత ప్రాధాన్యత కలిగి ఉండాలని క్రీడాకారులను తెలియజేస్తూ మానసిక ఉల్లాసం ఉత్సాహంగా పాల్గొనే విధంగా ఉండాలని క్రీడలకు సంబంధిత బ్యాగు ఫింగర్ప్రింగ్స్ స్పాన్సర్ చేయడం జరిగింది. అలానే ప్రస్తుతం క్రీడల్లో ఉన్నటువంటి వ్యాయామం చేయడం వలన శారీరిక దృఢత్వం మానసిక ఉల్లాసం ఎంతో మెరుగుపడుతుందని పిల్లలకు విన్నవిస్తూ ప్రతి ఒక్కరూ ఆటలతో మీ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని నా మనస్ఫూర్తిగా తెలియజేస్తున్న ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పిడి స్వరూప మేడం అలానే సరళ మేడం కోచ్ ఎస్ ఇనాయత్ భాషా పాల్గొనడం జరిగింది.

## గిడుగు వెంకటరామమూర్తి పంతులు సేవలు చిరస్మరణీయం

**విద్యార్థినీ విద్యార్థులు క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలి**

**జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్**

**శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టరేట్లో ఘనంగా తెలుగు భాష మరియు జాతీయ క్రీడల దినోత్సవ వేడుకలు**





**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి, ఆగస్టు 29:** శనివారం కలెక్టరేట్ లోని పీజీఎస్ హాలు నందు గిడుగు వెంకటరామమూర్తి పంతులు గారి జయంతిని పురస్కరించుకుని శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ... తెలుగు భాష పరిరక్షణలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, విద్యార్థుల్లో మాతృభాష పట్ల ఆసక్తిని పెంపొందించాలని సూచించారు.తునిలోని పాఠశాలలో విద్యార్థిగా ఉన్నప్పుడు తన తెలుగు మాస్టారు వేంకటేశ్వరులు గారు నేర్పిన క్రమశిక్షణ, భాషా పునాదే ఈరోజు తాను ఐఏఎస్, గ్రూప్-1 స్థాయి పరీక్షలను తెలుగులోనే రాసి విజయం సాధించడానికి దోహదపడిందని గుర్తుచేసుకున్నారు.అవధాన ప్రక్రియ, హరికథ వంటి ప్రక్రియలు ప్రపంచంలో ఏ భాషలోనూ లేవని, విద్యార్థులకు అవధానాలు, పద్య పఠనం, హరికథల రూపాంతరంపై అవగాహన పెంచాలన్నారు.రాజులు మారినా బమ్మెర పోతన, కంచర్ల గోపరాజు (భక్త రామదాసు), కాకర్ల త్యాగరాజు వంటి గొప్ప కవుల ఖ్యాతి చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. తెలుగు భాష గొప్ప సాహిత్య సంపద, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, నేటి తరం విద్యార్థులు తెలుగు భాష పట్ల ఆసక్తి పెంచుకుని, మాతృభాషను గౌరవించాలని కలెక్టర్ సూచించారు. పరిపాలనలోనూ, విద్యా రంగంలోనూ తెలుగు భాష వినియోగాన్ని మరింత విస్తృతం చేయాలని అన్నారు.మా తెలుగు తల్లికి మల్లెపూదండ" అనే స్ఫూర్తితో తెలుగు భాషను ప్రేమిస్తూ, పరిరక్షిస్తూ భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ సేవలను స్మరించుకుంటూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి చదువుతో పాటు క్రీడలు సమాన ప్రాధాన్యత కలిగి ఉండాలన్నారు. క్రీడలు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు మరియు సమయపాలనను నేర్పుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, డిఆర్‌డిఏ పిడి నరసయ్య,డిఇఓ క్రిస్టప్ప, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సాహితీవేత్తలు, భాషాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 30న సీఎం చంద్రబాబు పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయండి

**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



**అంకుశం న్యూస్అనంతపురం, ఆగస్టు 29 :** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలోని ఓ వివాహ వేడుకల్లో పాల్గొనేందుకు ఆగస్టు 30న (నేడు) ముఖ్యమంత్రి పర్యటన మరియు నీట్ పీజీ ప్రవేశ పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. శనివారం జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, ఇతర జిల్లా ఉన్నతాధికారులు, సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సీఎం పర్యటనపై, నీట్ పీజీ పరీక్షపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఓ ఆనంద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లకు సంబంధించి హెలిప్యాడ్ వద్ద ఆర్.అండ్.బి (=ఊడీ), రెవెన్యూ అధికారులు హెలిప్యాడ్ నిర్మాణం, చుట్టూ ఫెన్సింగ్, వీఐపీ షామియానా ఏర్పాట్లను సక్రమంగా ఏర్పాటు చేయాలని సూచించారు. సీఎం కాన్వాయ్ ప్రయాణించే మార్గాల్లో శానిటేషన్ బృందాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించాలన్నారు. ఎస్ఈ పీఆర్ పర్యవేక్షణలో రోడ్ల ప్యాచ్ వర్క్ పనులను పూర్తి చేయాలి. వేదిక భద్రతను ఆర్ అండ్ బి ఇంజనీర్లు పరిశీలించి, నాణ్యతా ప్రమాణాల సర్టిఫికెట్ ఇవ్వాలని, నిరంతర విద్యుత్ సరఫరా, మెడికల్ టీమ్‌లు, అంబులెన్సులు, ఫైర్ ఇంజన్లు తదితర ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలనీ ఆదేశించారు. అలాగే నీట్ పీజీ పరీక్షల నిర్వహణకి సంబంధించి జిల్లాలోని 5 పరీక్షా కేంద్రాల పరిధిలో ఎలాంటి సాంకేతిక, విద్యుత్ అంతరాయాలు కలగకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలనీ, కేంద్రాల వద్ద 144 సెక్షన్ కట్టుదిట్టంగా అమలు చేసి, అవాంఛనీయ సంఘటనలు మరియు బయటి రద్దీ లేకుండా రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం బందోబస్తు ఏర్పాటు ఉండాలని ఆదేశించారు. ఏదైనా సందేహాలు ఉంటే ఎప్పటికప్పుడు డీఆర్వోను సంప్రదించాలని, డిఆర్ఓ పర్యవేక్షించాలనీ సూచించారు. సీఎం బందోబస్తు డ్యూటీలకు, పరీక్షా కేంద్రాల డ్యూటీలకు వేర్వేరుగా సిబ్బందిని కేటాయించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డీఆర్వో మలోల, ఆర్డీవో ప్రేమంత్ కుమార్, జిజిహెచ్ ఎ.ఓ మల్లికార్జునరెడ్డి, ఎస్ఈ ఏపీఎస్పీడీసీఎల్, పీఆర్, ఆర్ అండ్ బి, వైద్య శాఖ, డీపీఓ తదితర అధికారులు మరియు పరీక్షా కేంద్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గొట్లూరులో ఘనంగా రాళ్ళస్వామి 12 వ ఆరాధన వేడుకలు!



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 29** ధర్మవరం మండలం గొట్లూరు గంగమ్మ గుడి ఎదురుగా అవధూత రాళ్ల స్వామి వారి 12 వ ఆరాధన వేడుకలు మూడు రోజులు పాటు ఘనంగా నిర్వహించడం జరిగింది. శనివారం భక్తులకు అన్నదానం చేసారు. ఈ కార్యక్రమం ధర్మవరం దాతల సహకారం తో చేశామని గంగమ్మ గుడి పూజారి శ్రీ రాములు సరోజమ్మ దంపతులు తెలియజేసారు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు ఆధ్యాత్మిక భజనలు నిర్వహించారు.రాళ్ళ స్వామి అప్పట్లో భక్తి తో రాళ్లను తిని అరగిశీచు కునేవారని దైవం మనస్సులో ఉంటుందని గంగమ్మ తల్లి కరుణా కటాక్షంబులతో అందరూ బాగుండాలని కోరుకునేవారని ఇక్కడి వారు చెబుతారు.

## అయ్యవారిపల్లి--నాయక్ నగర్ క్రాస్ వద్దే అండర్ పాస్ రోడ్డు ఏర్పాటు చేయాలి

**-- కలెక్టర్, ఎస్పీ, ఎన్.హెచ్.పి.డి లకు ప్రజల విజ్ఞప్తి**



**రాప్తాడు అంకుశం న్యూస్ ఆగస్టు 29** మండల పరిధిలోని ప్రసన్నాయపల్లి క్రాస్ స్థానంలో అయ్యవారిపల్లి -- నాయక్ నగర్ క్రాస్ వద్ద అత్యవసరంగా వాహనాల అండర్‌పాస్ రోడ్డు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు నేషనల్ హైవేస్ ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ ఎస్పీలకు వివిధ గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో 44వ జాతీయ రహదారిపై డాల్ఫిన్ హోటల్ వద్ద ప్రజలు రాస్తారోకో చేశారు. ?గతంలో ఈ క్రాస్ వద్ద అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి, ఈ ప్రాంతం ప్రమాదాలకు కేంద్రంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా ఇక్కడ వెహికల్ అండర్ పాస్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దీని వల్ల అయ్యవారిపల్లి, బుక్కచెర్ల, జి. కొత్తపల్లి, గాండ్లపర్తి, వరిమడుగు, పాలచెర్ల, భోగినేపల్లి తదితర గ్రామాల ప్రజలకు ప్రయాణ సౌకర్యం సులభతరం అవుతుందన్నారు. ముఖ్యంగా ఈ గ్రామాల ప్రజలు కలెక్టర్ కార్యాలయం, రైల్వే స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు ఈ మార్గాన్ని ఉపయోగిస్తున్నారు. ప్రస్తుతం ఈ క్రాస్ వద్ద రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతుండటంతో పాటు ప్రమాదాల భయం ప్రజలను వెంటాడుతోందన్నారు. కావున అధికారులు స్పందించి, ప్రజల ప్రాణ భద్రతను, ప్రయాణ సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని అయ్యవారిపల్లి -- నాయక్ నగర్ క్రాస్ వద్ద తక్షణమే వెహికల్ అండర్ పాస్ ఏర్పాటు చేయాలని వేడుకున్నారు.

## ప్రభుత్వం కరువు రైతులను ఆదుకోవాలి జన సాధన సమితి






**అంకుశం బత్తలపల్లి ఆగస్టు 29** తీవ్ర వర్షాభావంతో పంటలు ఎండి, పశు గ్రాసశీ లేక కరువు తో అల్లాడుతున్న అన్నదాతలను అన్ని రకాలుగా ఆదుకో వాలని జలసాధన సమితి ప్రభుత్వాన్ని కోరింది. ధర్మవరం నియోజకవర్గం లోని బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలలో తీవ్ర కరువు ఉందని ప్రభుత్వం వెంటనే హంద్రీనీవా కాలువ ద్వారా సాగు, తాగునీరు అందించాలని జన సాధన సమితి ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు ఆర్ రామకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని రాఘవంపల్లి, బత్తలపల్లి, పోట్లమర్రి గ్రామాలలో శనివారం జల సాధన సమితి ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు ఆర్ రామకుమార్, ఓ పి డి ఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర, సహాయ కార్యదర్శి జి సి ప్రకాష్ బృందం పంట, పొలాలను ఎండిన చెరువులను కాలవలను పరిశీలించారు. చిత్రావతి బ్యాలెన్స్ రిజర్వాయర్ నుండి ఎత్తిపోతల పథకం కింద తాడిమర్రి, బత్తలపల్లి మండలాల్లోని అన్ని చెరువులకు నీరు నింపాలని కోరారు. బత్తలపల్లి మండల రెవెన్యూ కార్యాలయం లో సీనియర్ అసిస్టెంట్ రామంజనమ్మ కు వినతిపత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా గిడుగు రామమూర్తి పంతులు జయంతి వేడుకలు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 29:** తెలుగు భాష మన సంస్కృతికి, సాంప్రదాయానికి ప్రతీక అని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మహాకవి, తెలుగు వ్యవహారిక భాష పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతి పురస్కరించుకుని అనపర్తి మండలం రామవరంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, టిడిపి అనపర్తి నియోజకవర్గ ఇన్చార్జి నల్లమిల్లి మనోజ్ రెడ్డి ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు నల్లమిల్లి గోపాలకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ తేనెల శ్రీను, కర్రి చిన్నారెడ్డి, ద్వారంపూడి చిన రామ్మూర్తి రెడ్డి, చింతా సురేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆగస్టు 30 న మాజీ మంత్రి, పెనుగొండ మాజీ ఎమ్మెల్యే పరిటాల రవీంద్ర గారి 68వ జయంతి వేడుకలు !

**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 29** ఆగస్టు 30 వతేది ఆదివారం రోజున ధర్మవరం పట్టణం గాంధీనగర్ సర్కిల్లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఉదయం 10 గంటలకు పరిటాల రవీంద్ర గారి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించు కార్యక్రమం జరుగును. అదే విధంగా పార్టీ కార్యకర్తల మధ్య కేక్ కటింగ్ ప్రోగ్రామ్ కూడా జరుగును కావున తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు,మండల కన్వీనర్లు పట్టణ అధ్యక్షులు మండల కమిటీ సభ్యులు పట్టణ కమిటీ సభ్యులు క్లస్టర్‌డకో క్లస్టర్ కన్వీనర్లు, యూనిట్‌డ కోయూనిట్ కన్వీనర్లు,వార్డ్ అధ్యక్షులు మరియు వార్డ్ కమిటీ సభ్యులు బూత్ కన్వీనర్లు, బూత్ కో కన్వీనర్లు తెలుగు యువత, తెలుగు మహిళ, ఐటీడీపీ మరియు ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు టిఎన్ఎస్ఎఫ్ టిఎన్టియుసి అనుబంధ సంఘాల సభ్యులు ప్రతి ఒక్కరూ రేపు ఉదయం 10 గంటలకు ధర్మవరం పట్టణం గాంధీనగర్ సర్కిల్లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్దకు తరలి రావలసిందిగా అందరికీ పేరుపేరునా విజ్ఞప్తి చేస్తూ ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ధర్మవరం టీడీపీ నాయకులు కమతంకాట మయ్య, సందా రాఘవ,శ్రీశైలం పురుషోత్తం గౌడ్, పరిసే సుధాకర్, అంబటి సనత్,ఎన్. ఫణి కుమార్ తదితరులు కోరారు.

### తూర్పు డెల్టా ఆధునీకరణకు కి సంబంధించి డెల్టా ప్రాజెక్టు కమిటీ సమావేశంలో

# పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 29:** తూర్పు డెల్టా ఆధునీకరణకు సుమారు 3000 కోట్ల రూపాయలతో చేప్పట్టనున్న డెల్టా ఆధునీకరణకు లైడార్ సర్వే కి సంబంధించి రామచంద్రపురం ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం లో తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణెదల పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవ చూపించి , రైతుల సంక్షేమం కోసం డెల్టా ఆధునీకరణకు 3000 కోట్ల రూపాయలు కేటాయించిన విషయం అందరికి తెలిసిందే, వెంటనే అధునాతన సాంకేతికతతో కూడిన లైడార్ సర్వే ప్రారంభించనున్నారు. ప్రత్యేక ఎయిర్ క్రాఫ్ట్ తో చేపట్టే ఈ లైడార్ సర్వే ద్వారా రెగ్యు లేటర్లు , లాకులు ,కాలువలు , కల్వర్టులు ,ఇతర కట్టడాలు , ఆయకట్టు , ఆక్రమణలు పై సూక్ష్మ స్థాయిలో వివరాలు సేకరించి ప్రతిపాదనలు సిద్ధం చేస్తే పనులు ప్రారంభిస్తారని లైడార్ సర్వే సిబ్బంది , ఇరిగేషన్ అధికారులు ఈ సమావేశంలో సర్వే విధానం, ప్రయోజనాలు తెలియజేసి,డెల్టా ఆధునీకరణకు సంబంధించిన వివరాలను ప్రాజెక్ట్ కమిటీ , డిస్ట్రిబ్యూటరీ కమిటీ, నీటిసంగం అధ్యక్షులను ఉపాధ్యక్షులను తమ పరిధిలో చేపట్టాల్సిన ముఖ్యమైన పనుల వివరాలు అందజేయాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ తమలంపూడి సుధాకర్ రెడ్డి , కాజులూరు డిసి లాకాని కృష్ణ చైతన్య ఆలమూరు డిసి మెర్ల గోపాలస్వామి సిరిపురం డిసి పేపకాయల నారాయణరావు, ఎర్రపోతవరం డిసి ఎన్.వి సుబ్రహ్మణ్యేశ్వర రావు, కోటిపల్లి డిసి డి.విజయ గోపాల రాజు, రామచంద్రపురం డిసి నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి, మండపేట డిసి పడాల సుబ్బారెడ్డి, కొమరిపాలెం డిసి కొవ్వూరి వేణుగోపాల రెడ్డి, తాళ్ళరేవు డిసి వేగేశ్న భాస్కర్ రాజు,కూళ్ళ డీసీ ఎనుముల గోపాలకృష్ణ, ఇరిగేషన్ ఎా.జు శ్రీనివాస్ రావు, జు.జు రామకృష్ణ, ఐ.జు లు, జీ.జు లు , లైడార్ సర్వే సిబ్బంది, నీటి సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

## బ్లూ మూన్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్‌లో ఘనంగా స్పోర్ట్స్ డే వేడుకలు


### మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా క్రీడా స్ఫూర్తిని చాటిన విద్యార్థులు



**అంకుశం న్యూస్,కదిరి,ఆగస్టు 29:** కదిరి పట్టణంలోని బ్లూ మూన్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా స్పోర్ట్స్ డే -- 2026 వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.భారత హాకీ దిగ్గజం,"హాకీ విజార్డ్"గా పేరొందిన మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.బ్లూ మూన్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్‌పర్సన్ మంచి శివశంకర్,సెక్రెటరీ శ్రీదేవి,డైరెక్టర్ మౌనిక పాల్గొని విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ దేశానికి అందించిన క్రీడా సేవలు చిరస్మరణీయమని అన్నారు.ధ్యాన్ చంద్ తన ప్రతిభ,క్రమశిక్షణ, అంకితభావం,నిరంతర సాధనతో భారతదేశానికి ప్రపంచ స్థాయిలో గొప్ప గుర్తింపు తీసుకువచ్చారని పేర్కొన్నారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని,క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసం,నాయకత్వ లక్షణాలు,జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని తెలిపారు.బ్లూ మూన్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్‌పర్సన్ మంచి శివశంకర్ మాట్లాడుతూ,విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు.ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు సంస్థ తరపున అవసరమైన ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.మేజర్ ధ్యాన్ చంద్ జీవితం నేటి యువతకు ఆదర్శమని,ఆయన పట్టుదల,కృషి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సురేందర్ రెడ్డి,మాధవరెడ్డి,మున్వర్ భాష,ఇంచార్జ్ వనిత,పీఈటీ రామాంజల రెడ్డి, కరాటే మాస్టర్ షేక్షావలి,బ్లూ మూన్ డిగ్రీ ప్రిన్సిపాల్ వెంకట రెడ్డి, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ మనోహర్ రెడ్డి,పీఈటీ డానియల్ తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులు ప్రదర్శించిన వివిధ క్రీడా కార్యక్రమాలు,సాంప్రదాయ కళలు,కరాటే విన్యాసాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి.కరాటే విద్యార్థుల అద్భుతమైన విన్యాసాలు ప్రేక్షకులను అలరించాయి.విద్యార్థుల ప్రతిభను చూసి ముఖ్య అతిథులు,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.క్రీడల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థులకు మెడల్స్,ట్రోఫీలు, ప్రశంసా పత్రాలు అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను చాటుకున్నారు."క్రీడలు కేవలం గెలుపు కోసం మాత్రమే కాదు... జీవితంలో క్రమశిక్షణ,పట్టుదల, ఆత్మవిశ్వాసం, ఐక్యతను నేర్పే గొప్ప సాధనం" అనే సందేశంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## "అన్నయ్యతో ఒకరోజు" పేరుతో

# ఘనంగా రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి సుభాష్






మంత్రికు రాఖీ కట్టేందుకు పోటీపడ్డ నియోజకవర్గ సోదరీమణులు

ఆడ పడుచులకు అన్నగా.. అండగా ఉంటా..

రామచంద్రపురం నియోజవర్గం రూపురేఖలు మారుస్తా

కోటిపల్లి- ముక్తేశ్వరం బ్రిడ్జి నిర్మాణం సాధిస్తా

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు:** రామచంద్రపురం టౌన్‌హాల్లో అత్యంత వైభవంగా అనురాగం, ఆత్మీయత, అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి ఆడపడుచుకు అన్నగా అండగా ఉంటానని, వారి కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తానని తెలిపారు. రక్షాబంధన్ కేవలం రాఖీ కట్టే పండుగ మాత్రమే కాదని, అనురాగం, ఆత్మీయత, ఆత్మవిశ్వాసంతో కూడిన బంధాలను మరింత బలోపేతం చేసే పండుగ అని పేర్కొన్నారు. నియోజవర్గం అభివృద్ధికి గడచిన రెండేళ్లలో 250 కోట్లు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశామని మంత్రి పేర్కొన్నారు. నియోజకవర్గ రూపురేఖలు మార్చే దిశగా ప్రణాళికను సిద్ధం చేశామని వెల్లడించారు. రానున్న కాలంలో కోటిపల్లి ముక్తేశ్వరం బ్రిడ్జి నిర్మాణం సాధించి తీరుతానని మంత్ర ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి చేయంగా నియోజవర్గ అభివృద్ధికి చిత్త శుద్ధితో పనిచేస్తానని.

మహిళల సంక్షేమానికి, వారి ఆర్థిక పరిపుష్టికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి సుభాష్ వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని

ఇటీవల కాలంలో కొంతమంది వచ్చిన సమస్యలకు భయపడి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, దీనివల్ల కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమవుతుందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని, ఎవరికి ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని మహిళ లోకానికి అభయమించారు. సేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చానని.. రామచంద్రపురం నియోజవర్గంలోనే శాశ్వతంగా ఉంటానని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో రామచంద్రపురం నియోజవర్గం భవిష్యత్తులో జనరల్ అవుతుందని, మంత్రి సుభాష్ అమలాపురం వెళ్ళిపోతారు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, శాశ్వతంగా రామచంద్రపురం నియోజవర్గంలోనే ఉంటానని హామీ ఇచ్చారు.

మహిళలు తమ సమస్యలను మంత్రికి వివరించగా, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. రక్షాబంధన్ వేడుకల్లో భాగంగా మహిళలకు ఉత్సాహాన్ని కలిగించేలా పలు వినోద కార్యక్రమాలు, పోటీలు నిర్వహించారు. నృత్యం, పాటల పోటీలు, అంత్యాక్షరి, టగ్ ఆఫ్ వార్, కుర్చీలాట తదితర పోటీలను నిర్వహించగా మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో విజేతలకు మంత్రి సుభాష్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్,కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జాస్తి విజయలక్ష్మి, వేలాదిమంది మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## కదిరి గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో తెలుగు భాష దినోత్సవ,జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు.



**అంకుశం న్యూస్,కదిరి,ఆగష్టు:29:** గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి,తెలుగు భాష దినోత్సవం, ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం ( ఏ పి టి డబ్ల్యూ ఆర్ ఎస్) లో నిర్వహించడం జరిగింది.అందులో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ డా.బి ఉపేంద్ర, మాట్లాడుతూ గిడుగు వెంకట రామమూర్తి పంతులు తెలుగు భాషకు చేసిన సేవను విద్యార్థులకు వివరించడం జరిగింది.గ్రాంథిక వాదులు పండిత భాషను సమర్థించడం జరిగింది.గ్రాశీథిక రూపంలో ఉన్న భాషను ఆనాడు తరగతి గదుల్లో బోధించేవాళ్లు అది విద్యార్థులకు అర్థం అయ్యేది కాదు ఎందుకంటే ప్రజలు వ్యవహారిక భాషలో మాట్లాడేవారు.అందుకని తరగతి గదిలోను వ్యవహారిక భాషని ప్రవేశపెట్టాలని ఉద్యమించినటువంటి నాయకుడు గిడుగు వెంకట రామమూర్తి.1863 ఆగస్టు 29వ తారీఖున శ్రీకాకుళం జిల్లా పర్వతాల పేటలో జన్మించడం జరిగింది.1940 జనవరి 22 మరణించడం జరిగింది.గిడుగు జీవించి ఉన్నంతకాలం తెలుగు సవర భాష వచ్చినటువంటి ఒక వ్యవహర్తను నియమించుకొని తన జీతాన్ని,తన జీవితాన్ని,తెలుగు భాషకు,సవర భాషకు అంకితం చేయడం జరిగిందని,1919 లో " తెలుగు మాస" పత్రిక స్థాపించి వ్యావహారిక భాష వ్యాసాలను ఆహ్వానించి ఊరూర తిరిగి గ్రాంధిక భాష లో ఏ రచయిత స్పష్టంగా రాయలేడని వ్యవహారిక భాష లోనే అది సాధ్యం అని తెలియజేశాడని. "మాతృభాష తల్లిపాలు వంటిది,పర భాష పోత పాలు వంటిది"అని కోమరాజు వెంకట లక్ష్మణరావు చెప్పినటువంటి విషయా విషయాలను,అదేవిధంగా పరభాషలో విద్య నేర్చుకోవడం అంటే సోపానాలు లేని సౌధం ఇంటిదని"రవీంద్రనాథ్ ఠాగూర్ చెప్పినటువంటి విషయాలను విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.అదేవిధంగా ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడ దినోత్సవం గురించి విద్యార్థులకు వివరిస్తూ క్రీడలు అంటే విద్యార్థులకు మానసిక కాసాన్ని అందించడంతోపాటు క్రమశిక్షణను,దేశభక్తిని పెంపొందిస్తాయని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా శిల్పారామం వద్ద హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అంకుశం న్యూస్,అనంతపురం,ఆగష్టు:29:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం పర్యటన నేపథ్యంలో శిల్పారామం వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ పరిశీలించారు.ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ,టీడీపీ సీనియర్ నాయకులు గడ్డం సుబ్రహ్మణ్యం,టీడీపీ నాయకులతో కలిసి హెలిప్యాడ్ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి భద్రతా ఏర్పాట్లు,వాహనాల పార్కింగ్,రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన చర్యలు,పరిసర ప్రాంతాల్లో మౌలిక వసతుల ఏర్పాట్లపై అధికారులతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పలు సూచనలు అందజేశారు.

## ప్రజా పోలీ క్లినిక్ హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**అంకుశం న్యూస్,కదిరి,ఆగస్టు:29:** కదిరి పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రజా పోలీ క్లినిక్ హాస్పిటల్ ప్రారంభమైంది.కదిరి పట్టణం కరెంట్ ఆఫీస్ ఎదురుగా డా. లక్ష్మీ రామ్ నూతనంగా స్థాపించిన ప్రజా పోలీ క్లినిక్ హాస్పిటల్‌ను కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,కదిరి పట్టణం పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు.ప్రజలకు అవసరమైన వైద్య సేవలను అందిస్తూ,సేవా దృక్పథంతో హాస్పిటల్ ముందుకు సాగాలని ఆకాంక్షించారు.నూతనంగా ప్రారంభమైన ప్రజా పోలీ క్లినిక్ హాస్పిటల్ నిర్వాహకులు డా.లక్ష్మీ రామ్ కి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఈ హాస్పిటల్ కీలకంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,హాస్పిటల్ నిర్వాహకులు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 100% గ్రాస్ శాలరీ చెల్లించాలని మానవహారంతో నిరసన వ్యక్తంచేసిన కాంట్రాక్టు ఉద్యోగులు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 29:** ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు తూర్పుగోదావరి జిల్లా అనపర్తి ఏరియా హాస్పిటల్ లో రెండవ రోజు భోజన విరామ సమయంలో మానవహారంగా నిలబడి నిరసన వ్యక్తం చేయడం జరిగింది కాంట్రాక్టు ఉద్యోగులు అందరినీ రెగ్యులర్ చేయాలని రెగ్యులర్ చేసేంతవరకు 100% గ్రాస్ శాలరీ చెల్లించాలని కోరారు ఈ కార్యక్రమంలో రేడియోగ్రాఫర్ విజయకుమార్ కౌన్సిలర్ చైతన్యరాజు బయో మెడికల్ ఇంజనీర్ వినోద్ ల్యాబ్ టెక్నీషియన్ క్రాంతి ఫార్మసిస్ట్ మీనా నర్సింగ్ ఆఫీసర్స్ హెప్సీభ రామలక్ష్మి ఇందిరా శ్రీ ఆదిలక్ష్మి కీర్తి తదితరులు పాల్గొన్నారు.